
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 320 | హైదరాబాద్ | సోమవారం | 05 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## మనందరినీ ఏకం చేసే
# ఒక కల..
## న్యూయార్క్ నుంచి సీఎం రేవంత్ సందేశం

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్4:** తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకురావడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ప్రారంభమైంది.ఇవాళ న్యూయార్క్ ఎయిర్ పోర్టులో వివరాలు 2లో



## మళ్లీ ప్రతిపక్షంలో కూర్చోడానికి సిద్ధంగా
# ఉండండి
## విపక్షాలకు అమిత్ షా కౌంటర్

**తెలంగాణ వీణ/చండీగఢ్,ఆగస్ట్4:** కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ బలాన్ని ఉటంకిస్తూ విపక్షాలు చేస్తోన్న పలు వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గట్టిగా కౌంటర్ ఇచ్చారు.తమ కూటమి ఐదేళ్ల కాలాన్ని పూర్తి చేసుకోవడమే కాదు.. 2029లోనూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. చండీగఢ్‌లో 24/7 మణిమజ్ర నీటి సరఫరా ప్రాజెక్టును ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "విపక్షాలను ఏమైనా అనుకోనివ్వండి.. మీరు (భాజపా శ్రేణులు) కంగారుపడొద్దు. 2029లోనూ ఎన్డీయే, నరేంద్ర మోదీ అధికారంలోకి వస్తారని హామీ ఇస్తున్నా. కొంతమేర సాధించిన విజయంతో ప్రతిపక్షాలు గెలిచినట్లు భావిస్తున్నాయి. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎన్ని సీట్లు వచ్చాయో.. ఈ ఎన్నికల్లో (2024) భాజపా అంతకన్నా ఎక్కువ సీట్లు గెలుచుకున్న సంగతి వారికి తెలియదు. విపక్ష కూటమి సాధించిన సీట్లు కన్నా.. ఎన్డీయేలోని ఒక పార్టీ(భాజపా)కి వచ్చిన సీట్లే అధికమని వారు గుర్తించడం లేదు. అనిశ్చితి సృష్టించాలని కోరుకొనే వారంతా ఈ ప్రభుత్వం నడవదని పదే పదే మాట్లాడుతున్నారు. విపక్షాలకు చెందిన మిత్రులకు ఒక విషయం.. ఎన్డీయే ప్రభుత్వం ఐదేళ్లు పూర్తి చేసుకోవడమే కాదు.. మరోసారి కూడా అధికారంలోకి వస్తుంది. ప్రతిపక్షంలో కూర్చొనేందుకు సిద్ధంగా ఉండండి. విపక్షంలో సమర్థంగాఎలా పనిచేయాలో నేర్చుకోండి" అని హితవు పలికారు.

## రాజకీయాలు పక్కన పెడితే..
# 'తెలంగాణ ఫస్ట్'
## సీఎం రేవంత్ విదేశీ పర్యటనపై కేటీఆర్ సంచలన ట్వీట్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్4:**

రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి బృందం అమెరికా, దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలోనే ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న తాము ఇతర దేశాల్లో ఉన్న ప్రముఖ కంపెనీ ప్రతినిధులతో పెంచుకున్న సంబంధాలు నేడు రాష్ట్రానికి మేలు చేకూరు స్తున్నాయని తెలిపారు. విరామం లేకుండా పట్టుదలతో రాష్ట్రానికి భారీ ఎత్తున వీదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. వాటిని చూసి ఇవాళ మరిన్ని పెట్టుబడులు రాష్ట్రానికి రానుండటం సంతోషకరమని అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆర్థి కాభివృద్ధికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందిం చేం దుకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. టీఎస్ ఐపాస్‌లో ప్రభుత్వ వినూత్నమైన విధానాలకు ఆకర్షితులై చాలా సంస్థలు రాష్ట్రంలో గణనీయంగా పెట్టుబడి పెట్టాయని తెలిపారు. గత దశాబ్ద కాలంలో రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు వివిధ రంగాల్లో 24 లక్షలకు పైగా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను సృష్టించామని అన్నారు. రాజకీయాలు పక్కన పెడితే.. తనకు, బీఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ 'తెలంగాణ ఫస్ట్' కామెంట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకురావడంలో విజయం సాధించాలని, తాము స్థాపించిన బలమైన పునాదిపై ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తారని హృదయ పూర్వకంగా ఆశిస్తున్నా.. జై తెలంగాణ అంటూ ట్వీట్ చేశారు.

## కేంద్రం నిర్ణయంపై అసదుద్దీన్ ఒవైసీ సీరియస్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్4:**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయంపై ఎమ్ఐఎమ్ పార్టీ చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్త చేశారు. వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు కేంద్రం సన్నహాలు చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు.కేబినెట్‌లో భేటీలో 40 సవరణలు ప్రతిపాదించిందని అన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను లాక్కునే ప్రయత్నం జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. తాము బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ జరుగుతున్నప్పుడు బిల్లుపై లీకులిచ్చి కేంద్రం సభా హక్కుల ఉల్లంఘనకు పాల్పడిందని అన్నారు.కాగా, వక్ఫ్ బోర్డుకు సుమారు 9.4 లక్షల ఎకరాల భూమి ఉందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులకు బీజేపీ మొదటి నుంచి వ్యతిరేకంగానే ఉందని అన్నారు. వారికి హిందూత్వ అజెండా ఉందని.. వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని హరించేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో వక్ఫ్ బోర్డును చాలా చోట్ల దర్గాలు ఉన్నాయని అన్నారు. ఇప్పుడు వారి చేతికి బోర్డు చిక్కితే నాశనం చేస్తారని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై 'సుప్రీం' తీర్పుతో
# ఏకీభవించం: మాయావతి

**తెలంగాణ వీణ/లఖ్‌నవూ,ఆగస్ట్4:** ఎస్సీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో తమ పార్టీ ఏకీభవించడం లేదని బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి అన్నారు. ఆదివారం ఆమె లఖ్‌నవూలో మీడియాతో మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీలు)కు చెందిన వ్యక్తుల రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు అనుమతించడాన్ని తమ పార్టీ ఏమాత్రం అంగీకరించబోదన్నారు. అఘాయిత్యాలను ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఒక సమూహంగానే ఎదుర్కొన్నారని, ఈ వర్గమంతా సమానంగా ఉన్నందున ఉప వర్గీకరణ చేయడం సరికాదని మాయావతి అభిప్రాయపడ్డారు.

### భాజపాకు ఉప వర్గీకరణ లబ్ధి!

ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం చారిత్రక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు



కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ అంశంపై 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును పక్కనబెట్టిన విస్తృత ధర్మాసనం.. గురువారం 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఈ చారిత్రక తీర్పును ఇచ్చింది.

## వయనాడ్ విషాదంపై తెలంగాణ మంత్రి కీలక వ్యాఖ్యలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్4:**కేరళ రాష్ట్రంలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి వందలాదిమంది మృతి చెందగా, వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా అనేకమంది ప్రముఖులు స్పందిస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికసాయం చేస్తున్నారు.ఆదివారం ఈ విషాదంపై తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వయనాడ్ విషాదాన్ని జాతియ విపత్తుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థికంగా కేరళ రాష్ట్రాన్ని కేంద్రం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇది కేవలం ఒక రాష్ట్ర సమస్యగా వదిలేస్తే జాతి క్షమించదు అని కీలక వ్యాఖ్యలు చేశారు. దక్షిణాదిలో ఇలాంటి ఘటన గతంలో ఎన్నడూ చోటుచేసుకోలేదని అన్నారు. 350 మందికి పైగా దుర్మరణం పాలైన వయనాడ్ విలయాన్ని కేంద్రం రాజకీయ కోణంలో కాకుండా మానవీయ దృక్పథంలో చూడాలి అని అన్నారు. అతి భారీ వర్షాలు, క్లౌడ్ బరస్ట్‌తో కొండ చరియలు విరిగిపడే ఘటనలపై ముందస్తు హెచ్చరికలకు సంబంధించి ఒక మాన్యువల్ రూపొందించాలని అన్నారు.



## వచ్చే ఏడాది మార్చి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి జరగాలి : భట్టి

2లో



## కేసీఆర్‌తో సబితా ఇంద్రారెడ్డి భేటీ..



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్ట్4:** మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె తనయుడు కార్తీక్ రెడ్డి కలిసి బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్‌తో తాజాగా భేటి అయ్యారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ మహిళా నేతలను సీఎం రేవంత్‌రెడ్డి అవమానించారని, అందుకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో అసెంబ్లీ అట్టుడికిపోయింది. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సీఎంతో సహా కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. ఈ వ్యవహారంపై కేసీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డితో కూడా మాట్లాడి భవిష్యత్ కార్యాచరణపై గులాబీ బాస్ మాట్లాడినట్లు సమాచారం.

## భారీగా వరద ఉధృతి..నేడు నాగార్జున సాగర్ గేట్లు ఎత్తివేత



**తెలంగాణ వీణ/నల్గొండ జిల్లా,ఆగస్ట్4:** నాగార్జున సాగర్‌కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. రేపు(సోమవారం) ఉదయం 8 గంటలకు క్రస్ట్‌గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు.సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ఆదివారం సాయంత్రానికి 576.10 అడుగులకు చేరింది.పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.5 టీఎంసీలకు గానూ.. 268.8689 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్ జలాశయానికి 3లక్షల 22 వేల క్యూసెక్కుల వరద వస్తోంది. 37,873 క్యూసెక్కులు ఔట్ ఫ్లోగా ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు రావడంతో నీటిమట్టం గంటగంటకూ పెరుగుతోంది. విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.సాగర్ దిగువన ఉన్న కృష్ణా నది పరివాహక గ్రామాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల వాసులు అప్రమత్తంగాఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## పర్యాటక రంగ అభివృద్ధే లక్ష్యం: మంత్రి జూపల్లి




**తెలంగాణ వీణ/మహబూబ్‌నగర్:ఆగస్ట్4:** తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.అందుకే క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు.టూరిజం స్టడీ టూర్‌లో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని సరళ సాగర్, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను, కురుమూర్తి ఆలయాన్ని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేల బృందంతో కలిసి మంత్రి సందర్శించారు. అనేక అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. ఆసియాలోనే రెండో ఆటోమేటిక్ సైఫాన్ వ్యవస్థ కలిగిన సరళాసాగర్‌తో పాటు కోయిల్ సాగర్, కురుమూర్తిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మూడు కోట్లు ఇస్తామని మంత్రి తెలిపారు.

## కేబుల్ బ్రిడ్జిపై నుంచి పడి ఇద్దరు మృతి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్ట్4:** నగరంలోని కేబుల్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్?పై వెళ్తున్న ఇద్దరు యువకులు బ్రిడ్జిపైన ఉన్న డివైడర్?ని ఢీకొట్టి కిందపడ్డారు.ఈ ఘటనలో బ్రిడ్జిపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓవర్ స్పీడ్?తో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదం జరిగిందని పోలీసులు వెల్లడించారు.ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రోహిత్, జాబ్ సెర్చింగ్‌లో ఉన్న బాలప్రసన్న మియాపూర్‌లో నివాసం ఉంటున్నారు. వీరిద్దరూ బైక్‌పై అతివేగంగా బైక్ నడపడటంతో డివైడర్‌ను ఢీకొని వంతెనపై నుంచి కింద పడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసుకొని గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## మనందరినీ ఏకం చేసే ఒక కల..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి బృందానికి ఘన స్వాగతం లభించింది. అమెరికాతో పాటు దక్షిణ కొరియాలోనూ వారు పర్యటిస్తారు. "కీలకమైన న్యూయార్క్ నగరం నుంచే పెట్టుబడుల సాధన పర్యటన ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నాను. ప్రవాస భారతీయులైన ఇక్కడి మన తెలుగు సోదర సోదరీమణులు గుండెల నిండా ప్రేమ, ఆప్యాయతలతో మాకు స్వాగతం పలకడానికి విచ్చేశారు. మనందరినీ ఏకం చేసే ఒక కల.. తెలంగాణను మరింత గొప్పగా అభివృద్ధి చేసుకోవడం" అని ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.న్యూయార్క్ నగరం నుంచి మొదలైన ఈ పెట్టుబడుల సాధన పర్యటనలో రాబోయే 10 రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలోని వివిధ నగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార ప్రముఖులతో సమావేశాలు, చర్చలు జరగనున్నాయి. కాగా, ముఖ్యమంత్రి నాయకత్వంలోని బృందంలో పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పలువురు ఉన్నతాధికారులు భాగమవుతారు. సీఎం పర్యటనలో భాగంగా ఇవాళ (సమయం 3:00 గంటలకు) న్యూజెర్సీలో ప్రవాస తెలంగాణ ప్రజలతో జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది.

# సభ్యత్వ రద్దు వేటు పడేది ఎవరిపై..! ఆ ఆరుగురు ఎవరు?



**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్ట్4:** ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన కామెంట్స్ గులాబీ లీడర్లలో చర్చకు దారి తీశాయి. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు బీఆర్ఎస్ లీడర్లు సభా నిబంధనలను ఉల్లంఘిస్తూ పదే పదే పోడియం వద్దకు వెళ్లి నిరసన తెలపడంతో ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.అరడజను మంది సభ్యత్వాలను రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆ కామెంట్ గులాబీ లీడర్లలో గుబులు పెంచుతున్నది. ఏయే ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం ఆ వ్యాఖ్య చేశారు. పదే పదే పోడియం వద్దకు వెళ్లి, విమర్శలను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఎవరు? కేవలం విపక్ష సభ్యులను భయపెట్టేందుకే సీఎం అలా మాట్లాడారా? లేక నిజంగానే ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేస్తారా? అనే చర్చ బీఆర్ఎస్ నేతల్లో మొదలైంది.

### సభ్యత్వాల రద్దు తప్పదా?

ఒకవేళ సభ్యత్వాలను రద్దు చేయాలని స్పీకర్ భావిస్తే, ముందుగా జరిగే: సభ్యత్వ రద్దు వేటు పడేది ఎవరిపై..! ఆ ఆరుగురు ఎవరు? కసరత్తు ఏ విధంగా ఉంటుందనే చర్చ సైతం గులాబీ లీడర్లలో మొదలైంది. ఎలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు సరైన ఆధారాలు చేతికి వచ్చిన తర్వాత సమయం, సందర్భం చూసుకుని సభ్యత్వాలను రద్దు చేసే చాన్స్ ఉన్నట్టు సమాచారం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి అసెంబ్లీలో (2014-18) నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలను అప్పటి స్పీకర్ రద్దు చేశారు. ఇదే విషయాన్ని ఇటీవల సీఎం రేవంత్ ప్రస్తావించారు. గతంలో ఉన్న సంప్రదాయాలను సైతం స్పీకర్ దృష్టిలో పెట్టుకుని రూల్స్‌ను అతిక్రమించిన ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేస్తారనే సంకేతాలు ఇచ్చారనే చర్చ జరుగుతున్నది.

### గత సెషన్‌లోనూ ఇదేతీరు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది డిసెంబర్‌లో 6 రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 9 రోజుల పాటు సెషన్ నడిచింది. ఈ రెండు సమావేశాల్లోనూ కొందరు బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనపై విమర్శలున్నాయి. సభా నియమాలను ఉల్లంఘిస్తూ పదే పదే పోడియం వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, అరుపులు, కేకలతో సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. తాజాగా నిర్వహించిన బడ్జెట్ సమావేశాల్లోనూ సదరు ఎమ్మెల్యేల తీరు అదే విధంగా ఉన్నట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ జాబితాలో కొత్తగా ఎన్నికైన ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలతో పాటు కొందరు సీనియర్ సభ్యులు సైతం ఉన్నారనే విమర్శలున్నాయి.

### ఆధారాలు సేకరణ?

సభలో విపక్ష ఎమ్మెల్యేల ప్రవర్తనపై పూర్తి ఆధారాలు సేకరించే పనిలో స్పీకర్ కార్యాలయం ఉన్నట్టు తెలుస్తున్నది. ఏయే రోజుల్లో ఎవరు ఎలా వ్యవహరించారు? ఏ విధమైన భాష వాడారు? అనే సాక్ష్యాలను సేకరిస్తున్నట్టు సమాచారం. వాస్తవానికి సభా కార్యక్రమాలు సాగుతున్నంత సేపు లైవ్ టెలికాస్టింగ్ సహజంగా ఉంటుంది. నిరసనలు, స్లోగన్స్, పోడియం ముట్టడించిన దృశ్యాలు మాత్రం లైవ్‌లోకి వెళ్లకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పోడియం వద్దకు వచ్చే ప్రతి ఎమ్మెల్యే కదలికలనూ చిత్రీకరించేందుకు ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఆ కెమెరాల్లో రికార్డయిన విజువల్స్‌ను ప్రస్తుతం సేకరిస్తున్నట్టు తెలిసింది. సభలో ఉపయోగించిన పరుష పదాలు సైతం కెమెరాల్లో రికార్డు అయినట్టు సమాచారం. వాటన్నింటినీ సమయం, సందర్భం ప్రకారం బహిర్గతం చేసే చాన్స్ ఉన్నట్టు తెలుస్తున్నది.

### సొంత పార్టీలోనే విమర్శలు

కొందరు ఎమ్మెల్యేలు సభలో ప్రవర్తిస్తున్న తీరుపై బీఆర్ఎస్ పక్షం నుంచే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సభా సంప్రదాయాలను ఉల్లంఘించొద్దని పదే పదే సూచించినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. దూకుడుగా ప్రవర్తిస్తున్న కొత్త ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయాల్సిన మాజీ మంత్రులు మౌనంగా ఉంటున్నారని, కొన్ని సార్లు సదరు ఎమ్మెల్యేలను ఎంకరేజ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్లే కొత్త ఎమ్మెల్యేలు సభలో ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని టాక్ ఉన్నది.


## 'ఫోర్త్ సిటీ' వెనుక కాంగ్రెస్ సర్కార్ భూదందా: బండి సంజయ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్ట్4:** ఫోర్త్ సిటీ వెనుక కాంగ్రెస్ భూదందా కొనసాగుతోందని.. వేల ఎకరాలను సేకరించి దోచుకునే కుట్ర జరుగుతోందంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆదివారం.. గుర్రంగూడలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే సేకరించి.. రియల్ ఎస్టేట్ దందా చేస్తూ వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు సిద్ధమయ్యారని బండి సంజయ్ ఆరోపించారు.ధరణిపై భూముల అన్యాక్రాంతంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసిన బండి సంజయ్.. ధరణిపై వేసిన కమిటీ ఏం తేల్చిందంటూ ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ భూదోపిడీపై చర్యలేవి?. కాంగ్రెస్‌కు హిందూ పండగలంటే అంత చులకనెందుకు?" అంటూ ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని.. ఆ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని వ్యాఖ్యానించారు.


## ఇంత నిర్లక్ష్యమా?.. కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్‌రావు ఫైర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్ట్4:** భావి భారత పౌరుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. ఎక్స్(ట్విటర్) వేదికగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు."నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సరైన భోజనం లేక ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం కలుపుకుని కడుపు నింపుకొన్నారు. ప్రభుత్వం భావిభారత పౌరుల పట్ల ఇంత బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరం. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం అందించే సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రభుత్వం అటకెక్కించింది" అంటూ ట్వీట్ చేశారు."ఇప్పుడు మధ్యాహ్న భోజనం అందించడంలో తీవ్రంగా విఫలమైంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి భోజన సామాగ్రి బిల్లులు, కుక్ కమ్ హెల్పర్ల వేతనాలు పెండింగ్ ఉండడం వల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంటనే స్పందించి, మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులను, కార్మికుల జీతాలను చెల్లించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కడుపు నింపాలని కోరుతున్నాను" అని హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు.



## ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్, హరీష్‌రావు..

### - తిహార్ జైలులో కవితతో ములాఖత్




**తెలంగాణవీణ/హైదరాబాద్:ఆగస్ట్4:** లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఎమ్మెల్సీ కవితను ఆదివారం మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు కలవనున్నారు.ఈ మేరకు వారిద్దరు ఇప్పటికే ఢిల్లీకి వెళ్లారు. అక్కడే రోజుల పాటు పర్యటించనున్నారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్ట్ చేయగా.. కేసు విషయంలో చాలాసార్లు కవిత బెయిల్ కోసం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.బలమైన సాక్ష్యాధారాలను ఈడీ కోర్టులో ప్రవేశపెట్టడంతో బెయిల్ విషయంలో ఆమెకు నిరాశే ఎదురైంది. కాగా, ఇటీవలే ఎమ్మెల్సీ కవిత, ఢిల్లీ సీఎం, కేటీఆర్, హరీష్‌రావు.. నేడు ఢిల్లీకి కేటీఆర్, హరీష్‌రావు.. తిహార్ జైలులో కవితతో ములాఖత్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్ల పై విచారించిన ధర్మాసనం వారికి జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. ఆగస్టు 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వచ్చే ఏడాది మార్చి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి జరగాలి : భట్టి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్ట్4:** వచ్చే ఏడాది మార్చి కల్లా ఎట్టి పరిస్థితిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగాల్సిందేనని, అందుకు ఏర్పాట్లు చేసుకోవాలని జెన్‌కో అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. సచివాలయంలో జెన్‌కో ఉన్నతాధికారులతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి యూనిట్ అక్టోబర్ 30.. ఐదో యూనిట్‌ను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్లాంట్‌లో పనిచేసే కొద్దిమంది అధికారులు, సిబ్బంది జ్వరాలతో బాధపడుతున్నారని.. ఫలితంగా పనుల్లో కొంత జాప్యం జరుగుతున్నట్లు సమావేశంలో అధికారులు వివరించారు. సిబ్బంది సంక్షేమమే ప్రధానమని.. వెంటనే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని.. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధికారులు, కార్మికుల భద్రతకు ఎన్ని నిధులు ఖర్చు చేసేందుకైనా వెనుకాడొద్దని సూచించారు. అధికారులు, కార్మికులు స్థానికంగా నివసించేందుకు వెంటనే క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని ఆదేశించారు. స్థానికంగా నివసించేందుకు ఇబ్బందులు ఉన్నందున క్వార్టర్లు నిర్మించే వరకు మిర్యాలగూడ, దామరచర్ల నుంచి సిబ్బందిని తరలించేందుకు ప్రత్యేక బస్సులు అధికారులు సిబ్బందికి ఏర్పాటు చేయాలని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నుంచి బూడిద తరలింపునకు తాళ్ల వీరప్పగూడెం, దామరచర్లకు నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణం ప్రగతిపై వారంలోగా తనకు నివేదిక సమర్పించాలన్నారు. త్వరలో ప్లాంట్‌ను సందర్శించి.. అధికారులు, సిబ్బందితో భేటీ అవుతానని తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి రోనాల్డ్ రాస్, జెన్‌కో డైరెక్టర్లు అజయ్, సచ్చిదానందం, వైటీపీఎస్ చీఫ్ ఇంజినీర్ సమ్మయ్య, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాస్, డిప్యూటీ స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్, ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించిన మంత్రి సీతక్క

**తెలంగాణ వీణ/ములుగు జిల్లా, జూలై 04:** గోవిందరావుపేట మండల కేంద్రములో మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా అధికారులు పని చేయాలని ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన కొద్ది కాలం లో ఎన్నికల సమయములో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందని మహిళా లకు ఉచిత బస్ ప్రయాణం తో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కాజీపేట కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి



**తెలంగాణ వీణ/హనుమకొండ, ఆగస్టు 4 :** కాజీపేట 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి ఆధ్వర్యంలో కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా పురస్కరించుకొని, కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి ఆదివారం సారంపెల్లి శ్రీనివాస్ రెడ్డినిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. 44వ డివిజన్ అధ్యక్షుడు రాజారపు స్వామి, చీమల రాజు, రాంపేట్ గ్రామపార్టీ అధ్యక్షులు దాడబోయిన రాజు, కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఐరాబోయిన రాజు యాదవ్, 47వ డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె ఖ్గార్, బాబ్లు, చోటు, కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బస్కే సాంబరాజు పాల్గొన్నారు.


# సాఫ్ట్‌వేర్ యువతిపై అత్యాచారం..హోటల్ సీజ్

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 4 :** సాఫ్ట్‌వేర్ యువతిపై అత్యాచారం జరిగిన బొమ్మరిల్లు హోటల్‌ను రాచకొండ పోలీసులు ఆదివారం సీజ్ చేశారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. గత నెల 29వ తేదీన ఇద్దరు యువకులు యువతిపై అత్యాచారం చేసిన విషయం తెలిసిందే. ఉద్యోగం వచ్చిందని స్నేహితుడికి పార్టీ ఇచ్చిన యువతిపై గౌతం రెడ్డి, అతడి స్నేహితుడు కలిసి అత్యాచారం చేశారు. హోటల్‌లో పగలు, రాత్రి తేడా లేకుండా కస్టమర్లకు మద్యం సేవించేందుకు, గదులు ఇస్తున్నారు. ఎలాంటి ధృవ పత్రాలు లేకుండా హోటల్ గదులలో ఉండడానికి అనుమతిస్తూ, చట్ట వ్యతిరేక చర్యలను ప్రోత్సహించారు. దీంతో శ్రీరస్తు బార్ అండ్ రెస్టారెంట్, హోటల్ ప్రాంగణాన్ని (బొమ్మరిల్లు కాంప్లెక్స్) సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు వనస్థలిపురం ఇన్స్‌స్పెక్టర్ సబ్ డివిజన్ మేజిస్ట్రేట్‌కు విజ్ఞప్తి చేయడంతో హోటల్‌ను సీజ్ చేశారు. సాధారణ ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరించే వారిని, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడే వారిని ఉపేక్షించమని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులను కించపరిచేలా సీఎం మాట్లాడారు

**- తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు04:** ఉపాధ్యాయుల సమ్మేళనంలో సీఎం రేవంత్ రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులను కించపరిచేలా మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడకు వెళితే అక్కడ వారిని మునగ చెట్టు ఎక్కిస్తారు.నేను ప్రభుత్వ, ప్రైవేటు టీచర్లను వేరుగా చూడటం లేదు. 2009 ఆగస్టులో విద్యా హక్కు చట్టం వచ్చింది.. రాజ్యాంగ సవరణ ద్వారా విద్య ప్రాథమిక హక్కుగా మారింది. రాష్ట్రంలో మొత్తం 40,941 పాఠశాలలు ఉన్నాయి.ప్రభుత్వ పాఠశాలలు 30,307 ఉన్నాయి.ప్రైవేట్ పాఠశాలల సంఖ్య లెక్కల విషయంలో కొంత వ్యత్యాసం ఉంది.మొత్తం యాభై లక్షలు మంది విద్యార్థులు ఉంటే అందులో ప్రైవేటులోనే 51% ఉన్నారు.వెనకబడిన ప్రాంతాల్లోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలలను రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదు. ఈ



పోటీ ప్రపంచంలో అవునన్నా కాదన్నా చాలా మంది తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకే పంపుతున్నారు. రేవంత్ రెడ్డి కూడా తన మనవలు మనవరాళ్లను ప్రైవేటు స్కూల్‌కే పంపే పరిస్థితి ఉంటుంది. ప్రైవేటు స్కూళ్లలో పదో తరగతి ఫెయిల్ అయిన వారు ఉపాధ్యాయులుగా ఉన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారు.. అది ఎవరి తప్పు. విద్యా హక్కు చట్టం కింద శిక్షణ పొందిన ఉపాధ్యాయులే ఉండాలి. చాలా స్కూళ్లల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ప్రైవేట్ స్కూళ్ల ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంక్షేమ చట్టం లేదు. అసంఘటిత రంగంలో పనిచేసే వారికి కూడా సంక్షేమ చట్టాలు ఉన్నాయి. నేను ఎంపీగా ఉండగా ప్రైవేట్ స్కూళ్లలో పని చేసే ఉపాధ్యాయులకు సంక్షేమ బోర్డు ఉండాలని ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాను. విద్యా సెస్సు వసూలు చేసైనా ప్రైవేటు ఉపాధ్యాయులకు సంరక్షణ బోర్డు ఉండాలి.ఎంతో మంది నైపుణ్యం ఉన్న వాళ్ళను సమాజానికి అందిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తర్వాత సాయం అందించాల్సిన అవసరం ఉంది.విద్య విషయంలో అనేక రాష్ట్రాల కన్నా మెరుగ్గా ఉన్నాం. దీనికి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పాత్ర సమంగా ఉంది.ఈ విద్యా సంవత్సరంలో రెండు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలల్లోకి వెళ్లారురేవంత్ రెడ్డి ఈ అంశంపై దృష్టి పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు రంగంలో ఉన్న టీచర్లకు సంరక్షణ చట్టం తీసుకురావాలి.కేంద్ర ప్రభుత్వంపై కూడా సంరక్షణ చట్టంపై ఒత్తిడి చేయాలి. త్వరలోనే లక్ష మంది ప్రైవేట్ ఉపాధ్యాయులతో సభ పెట్టి సంరక్షణ చట్టం కోసం ఒత్తిడి తెస్తాం. గతంలో మాజీ స్పీకర్ నారాయణ రావు చొరవతో న్యాయ వాదులకు సంక్షేమ చట్టం వచ్చిందిఅన్ని రాష్ట్రాల్లో ఇది అమల వుతోంది.ప్రైవేటుఉపాధ్యాయులకుకూడాసంరక్షణచట్టం రావాల్సిందే.

# ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తాం

**● కాకతీయుల కాలం నాటి 20 గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా అభివృద్ధి చేస్తాం ● రాష్ట్ర ముఖ్యమంత్రిచే సెప్టెంబర్ 9న మ్యూజియం ప్రారంభానికి చర్యలు ● రాష్ట్ర దేవదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 4 :** ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తామని.. అందుకు ప్రణాళికలు రచించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ ఆదివారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి ఖిలా వరంగల్ లో ని రాతి కోట ఉత్తర ద్వారం, ఏకాశీల క్రీడా మైదానం, అగర్త చెరువు మత్తడి, అగర్త చెరువు, లక్ష్మీ పత్రి గండి త్రికుటాలయాన్ని, పురావస్తు శాఖ మ్యూజియం, శంభుని గుడి ప్రాంతాలను పరిశీలించి ఏకో టూరిజం తో పాటు టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయుటకు సంబంధిత అధికారులు పలు సూచనలు చేశారు. వరంగల్ రాతికోట ద్వారం వద్ద నిలిచిన వర్షపు నీరును పరిశీలించి, నీరు నిలవడానికి కారణాలు అధికారులతో తెలుసుకొని నిల్వ ఉండకుండా సాంకేతిక పరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అగర్తల చెరువును పరిశీలించి చెరువు సుందరికరణ, బోటింగ్, ఫిషింగ్, లైటింగ్ తదితర ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని మంత్రి అన్నారు. ఖిలా వరంగల్ లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ ప్రజల సౌకర్యార్థం అదనంగా మొదటి అంతస్తు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ ను మంత్రి సూచించారు. పురాతన కట్టడాలు చెట్లు, పిచ్చి మొక్కలతో పేరుకుపోయి వాటి ఆకారం కనబడడం లేదని వెంటనే జంగల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా పురావస్తు శాఖ మ్యూజియంలో పరిశీలించిన మంత్రి, పెండింగ్ నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తామని, యుద్ధ ప్రాతిపదికన ఇంకనూ మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 9 న జిల్లాకు రాక సందర్భంగా ప్రారంభించుటకు సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పురాతన కాలం నాటి కట్టడాలను పరిరక్షించడం తో పాటు ఖిలా వరంగల్ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తూ, ప్రభుత్వ ఆదాయం పెరిగేలా అభివృద్ధి పరుస్తామన్నారు. ఖిలా వరంగల్ చుట్టుప్రక్కల ఉన్న కాకటియుల కాలం నాటి 20 గుళ్లను పునరుద్ధరణ చేసి పర్యాటకులు దైవ దర్శనం చేసుకునేలా దేవదాయ శాఖ ద్వారా అభివృద్ధి చేస్తామని, అయ్యగార్లను కూడా నియమిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు పడావు పడకుండా ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రాబట్టుకొంటూ, కేంద్ర ప్రభుత్వం నుండి కూడా రావాల్సిన నిధులను సేకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వన మహోత్సవంలో భాగంగా వరంగల్ కోటలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను కోరారు. అనంతరం మంత్రి శంభుని దేవాలయంలో అర్చకులు మంత్రి చే ప్రత్యేక





పూజలు నిర్వహింప జేశారు. ఆలయంలోని పలు సమస్యలు సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి, పురావస్తు, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్, ఎండోమెంట్ , ఎన్పీడీసీఎల్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# 6 ఏళ్లలో 6 కి.మీ ఫ్లైఓవర్ పూర్తి చేయలేదంటే సిగ్గుచేటు: మంత్రి కోమటిరెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 4:** ఉప్పల్- నారపల్లి మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ పనులను ఆదివారం సాయంత్రం రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, అధికారులతో కలిసి పరిశీలించారు.2018లో ప్రారంభమైన ఎలివేటెడ్ కారిడార్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, నిర్మాణ పనుల వల్ల రహదారి గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అధికారుల తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆరేళ్లలో 6 కిలోమీటర్ల పై వంతెన పూర్తి చేయలేదంటే సిగ్గు చేటని వ్యాఖ్యానించారు. నారపల్లి నుంచి ఉప్పల్ వరకు రహదారి నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో చెప్పాలని అధికారులను ఆదేశించారు.“కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడిచేది ప్రజలు కట్టే పన్నుతో. వంతెన నిర్మాణంలో ఆర్అండ్‌బీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ చర్చలో పాల్గొనేందుకు మీరు అర్హులు కారు. త్వరిత గతిన నిర్మాణ పనులు పూర్తి చేయడానికి మీ దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటి? గుత్తేదారుపై పూర్తి నెపం నెట్టడం కాదు.. మీరు చేయాల్సిన పనిని సక్రమంగా చేయలేక పోయారు. జీహెచ్ఎంసీ, ఫారెస్ట్, కాంట్రాక్టర్ అంటూ సాకులు చెప్పొద్దు” అని మండి పడ్డారు. ఈనెల 8వ తేదీ నుంచి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభిస్తామని నేషనల్ హైవే ఆర్వో తెలిపారు. సెప్టెంబరు చివరి కల్లా ఎలివేటెడ్ కారిడార్ టెండర్ పనులు పూర్తి చేయాలని, పనులు ప్రారంభించిన రెండున్నరేళ్లలోగా ఫ్లైఓవర్ పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ఎక్కువ సమయం ఫ్లైఓవర్ పనులకే కేటాయించాలని సూచించారు.



## నవంబర్‌లో అంబర్‌పేట ఫ్లైఓవర్ పనులు ప్రారంభిస్తాం..

పదేళ్లలో హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పారు. ఆరేళ్లలో 6 కి.మీ కారిడార్ పూర్తి చేయలేకపోవడం తెలంగాణకు అవమానకరం.కేటీఆర్ సిగ్గుపడాలి. హైదరాబాద్-విజయవాడ హైవేతో పాటు ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై దృష్టి పెట్టాలని కేంద్రమంత్రి గడ్కరీకి విజ్ఞప్తి చేశాం. ఈ కారిడార్ అంశంపై గతంలో ఎంపీగా ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డి పార్లమెంట్‌లో పదిసార్లు ప్రశ్నించారు. ఆదివారం అయినా సరే అధికారులందరూ వచ్చి ఈ కారిడార్ అంశంపై రోడ్ మ్యాప్ ఇవ్వాలని కోరా. పది రోజుల్లో ఉప్పల్ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డుకు కలిసే వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తాం. నవంబరు మొదటి మాసంలో ఫ్లైఓవర్ పనులు మొదలుపెట్టి 18- 20 నెలల్లో పూర్తి చేస్తాం. డిసెంబరులో మూసీ పనులు మొదలుపెడతాం. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.7వేల కోట్లు వడ్డీ కడుతున్నాం. సబితా ఇంద్రారెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు మంత్రి పదవి ఇస్తే.. ఆ తర్వాత మంత్రి పదవి కోసం పార్టీ మారారు. సభలో మహిళలు కంటతడి పెట్టలేదు, నవ్వుకున్నారు. కేసీఆర్ ప్రతిపక్ష హోదాలో ఉంటే ఉండాలి లేదా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. నవంబర్‌లో అంబర్‌పేట ఫ్లైఓవర్ ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నాం. కాంగ్రెస్ ఓఆర్ఆర్ కట్టింది కాబట్టే ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయి” అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం...
జనరల్
సోమవారం 05 ఆగస్టు 2024

# సీఎం రేవంత్‌రెడ్డి బృందానికి ఘన స్వాగతం పలికిన యల్మ రెడ్డి నరేందర్ రెడ్డి





**తెలంగాణ వీణ/తిరుమలాయపాలెం,ఆగస్ట్4:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తెలంగాణలో పెట్టుబడుల కోసం అమెరికా దక్షిణ కొరియా దేశాలలో పారిశ్రామిక వ్యాపారవేత్తలతో చర్చించేందుకు వెళ్లిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందానికి న్యూయార్కు ఎయిర్ పోర్టు లో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఏలువారిగూడెం నివాసి అయిన యల్మ రెడ్డి సత్యనారాయణరెడ్డి కుమారుడు అయిన కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మరెడ్డి నరేందర్ రెడ్డి బృందం పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా స్వాగతం పలికారు రేవంత్ రెడ్డి బృందం పది రోజులపాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొంటున్నారని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 50 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సంబంధించిన ఒప్పందాలు చర్చిస్తారని ఎన్నారైలంతా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించనున్నట్లు కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ యల్మ రెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి,సామల ప్రదీప్,రమేష్ చంద్ర, గాడిల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- సందడి చేసిన 92 బ్యాచ్ విద్యార్థులు**



**తెలంగాణ వీణ/పాపన్నపేట,ఆగస్టు4:**పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన 1992/93 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాపన్నపేటలోని ఒక ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత ఘనంగా నిర్వహించారు. పదో తరగతిలో వీడి ఎక్కడెక్కడో స్థిరపడ్డ విద్యార్థులు ఆదివారం పాపన్నపేటలో ఒకచోటకు చేరుకొని గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందా అనుభూతులతో కాలాన్ని క్షణాల్లా గడిపేశారు. గురువులు జనార్ధన్,సుదర్శన్, ప్రభా కర్, బిచ్చయ్య,మహేందర్ రెడ్డి విద్యార్థులు చినురి కుమార్, అచ్చు కట్ల రమేష్, భట్టు శ్రీధర్ రాజు, యాదగిరి,మున్వర్,ప్రసాద్, సింగారపు సత్యనారాయణ,స్వామి దాస్,కృష్ణ మూర్తి, సా యిబాబా, శోభారాణి, మంజుల, మమత, సంతోష్ కుమారి,లావణ్య,రూపా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో అదుపుతప్పిన కారు.. ముగ్గురు హైదరాబాద్ యువకులు మృతి

**తెలంగాణ వీణ/అమ్రాబాద్,ఆగష్టు4:**ఎగువన వర్షాలకు శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండిపోయింది. ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలానికి పర్యాటకుల సందడి పెరిగింది. డ్యాం గేట్ల నుంచి కిందికి దూకుతున్న కృష్ణమ్మను చూడటానికి ప్రజలు క్యూకడుతున్నారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రకృతి అందాలను వీక్షించడానికి వెళ్లిన ముగ్గురు యువకులు ఘాట్‌రోడ్డులో జరిగిన ప్రమాదంలో మరణించారు. హైదరాబాద్ లోని బొల్లారానికి చెందిన నలుగురు యువకులు కారులో శ్రీశైలం బయలుదేరారు.శనివారం రాత్రి 12 గంటల సమయంలో అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని వటవర్లపల్లి వద్ద అదుపుతప్పిన కారు.. చెట్టును ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ముగ్గురు మృతిచెందారు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సహాయంతో పోలీసులు అతడిని దోమలపెంట దవాఖానకు తరలించారు. కాగా, బాధితుల వివరాలు తెలియాల్సి ఉన్నది.

# పాఠశాలల్లో స్కావేంజర్ల నియామకాలు చేపట్టాలి

**- టిపిటిఎఫ్,రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత**




**తెలంగాణ వీణ/నెల్లికుదురు,ఆగస్టు4:**వివిధ పాఠశాలలో స్కావేంజర్ల నియామకాలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత డిమాండ్ చేశారు.ఆదివారం టి పి టి ఎఫ్ నెల్లికుదురు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఆలేరులో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జి.బాలు అధ్యక్షతన నిర్వహించడంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత ముఖ్య అతిథిగా హాజరై కవిత మాట్లాడుతూ...పాఠశాలల్లో స్కావెంజర్స్ నియామకం చేపట్టాలని,గతంలో ఏ ప్రభుత్వం లో లేని విధంగా ఐదు డిఏ లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తొలుత బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల నోడల్ అధికారి రాందాస్,జిల్లా బాధ్యులు చుంచు శ్రీశైలం,విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్,సైదులు పాష,మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్,పద్మావతి,రవి,ఉదయ్ కిరణ్,సురేష్,నవీన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో స్నేహబంధం ఎంతో గొప్పది: తొర్రూర్ సిఐ సంజీవ



**తెలంగాణ వీణ/తొర్రూర్ , ఆగస్టు4:** సృష్టిలో స్నేహ బంధం ఎంతో గొప్పదని ముఖ్య అతిధులుగా విచ్చేసిన తొర్రూర్ సిఐ సంజీవ, ఎస్సై కూచిపూడి జగదీశ్,ప్రముఖ వైద్యులు లయన్స్ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ కే.రాజేందర్ రెడ్డి లు చెప్పారు.ఆదివారం పట్టణం లోని విశ్రాంతి భవనం లో తొర్రూర్ స్నేహ బృందం ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఒకరి ఒకరికు ఫ్రెండ్ షిప్ బాండ్ లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి మాట్లాడుతూ... స్నేహం విలువ ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడు ఆ స్నేహబంధం ఎంత విలువైనదో తెలుస్తుందని, నిస్వార్ధ బంధం ఒక్క స్నేహం అని చెప్పారు. మిత్ర బృందం గత 10ఏళ్ల కు పైగా అన్ని వర్గాల స్నేహితులతో నిర్వహించడం ఎంతో ప్రశంసనీయం అన్నారు.మానవ సంబందాలలో రక్త సంబంధం కన్నా స్నేహ బంధం గొప్పదని తారతమ్యలను చూపదని సమానత్వం ను లోకానికి చాటుతుందని మానవ జీవిత చరమాంకం లో ఆదుకునేది స్నేహం మాత్రమే అన్నారు.చెడు స్నేహాలను చేయొద్దని యువత ను కోరారు.జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, స్నేహితుల దినోత్సవ కమిటీ కల్లూరి నాగేంద్ర చారి గోపారపునాగేశ్వరరావు దామెర సరేష్ దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ శ్రీరామ్ రాజమౌళి రాగి శ్రీనివాస చారి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ తోట శ్రీనివాస్ చిదిరాల శ్రీనివాస్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ పెద్దగాని సోమయ్య యాకూబ్ రెడ్డి నాగేశ్వర రావు మీడియా మిత్రులు వజినపల్లి అనిల్ ఇమ్మడి రాంబాబు వినోద్ రెడ్డి అశోక్ రెడ్డి రాము అమిర్ ఉపేందర్ శ్రీనివాస్ కందుకూరి రాజు సోమేశ్వర చారి కృపాకర్ రాజు చిట్యాల వెంకన్న అన్వర్ రామగిరి భాస్కర చారి స్నేహితులు పాల్గొన్నారు.

# పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి**

**తెలంగాణ వీణ/పెద్దవంగర,ఆగష్టు4:** తొర్రూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి పెద్దవంగర మండల లబ్బిదారులకు అందజేశారు.పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 51 మంది బాధితులకు మంజురైన 11 లక్షల 81 వేల ఐదు వందల రూపాయలు 11,81,500 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి లబ్బిదారులకు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి అన్నారు.ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్,రంగు మురళి,శ్యామ్,సీతరాములు, వేణు,నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి,చెన్నూరు రిజర్వాయర్లను ఏటీఎంలా భావిస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**- చేసేది గోరంత చెప్పుకునేది కొండంత కాంగ్రెస్ నాయకులను పనితీరు**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి**



**తెలంగాణ వీణ/తొర్రూర్ రూరల్, ఆగస్టు4:** ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన హామీలను తుంగలో తొక్కి వాటిపై మాట్లాడకుండా కేవలం చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల పై అసెంబ్లీలో మాట్లాడిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వాటిని తనకు ఏటీఎం లా భావిస్తూ ఎస్ఎస్ఆర్ పెంచాలని అసెంబ్లీలో మాట్లాడడం దీనికి నిదర్శనం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం తొర్రూర్ లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తన సొంత డబ్బులతో ముప్పై రెండు కిలోమీటర్ల కాల్వలు తవ్వించానని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు ఆడిందని కేవలం రెండు కిలోమీటర్లు తవ్వించి ఇలా ప్రచారం చేసుకోవడం సరికాదని వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తానని చెప్పి దోపిడికి తెర లేపిన యశశ్విని రెడ్డి ఎర్రబెల్లి దయాకర్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని దుమ్మెత్తి పోసిన ఎమ్మెల్యే, ఎర్రబెల్లి బాటలో పయనిస్తోంది.అని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినిలకు మరుగుదొడ్లు లేవని వెంటనే ప్రత్యేక చొరవ చూపి మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,మండల నాయకులు పల్లె కుమార్,బొచ్చు సురేష్,అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్,కిన్నెర యాదగిరి,గడల శేఖర్,గట్టు రాంబాబు మంగళపల్లి యాకయ్య కాగు నవీన్ గంధం రాజు చెన్నోజు విజయ్ కుమార్ పప్పుశెట్టి సంతోష్ నడిగడ్డ సందీప్ కుమ్మరికుంట్ల శివ శీలం శ్రీనాథ్ నూకల నవీన్ చలపతి రాజ్ భాస్కర్ రాజు వెంకటరత్నం బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే రిజర్వేషన్లు

**- ఎంఇఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమవారపు ఐలయ్య**



**తెలంగాణ వీణ/తొర్రూర్ రూరల్,ఆగస్టు4:** గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధన కొరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో పోరాటాలు ఉద్యమాలు ఎందరియో త్యాగాలు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి వాటి ఫలితంగానే రాజ్యాంగపరంగా రావలసిన ఎస్సీ వర్గీకరణను భారత ఉన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను చేయడం జరిగింది దాని ఫలితంగా మాదిగ,మాదిగ ఉపకులాలకు ఎంతో న్యాయం జరుగుతుందని భావిస్తున్నాం ఈ సామాజిక విజయానికి గత 30 సంవత్సరాలుగా సహకరించిన వివిధ రాజకీయ పార్టీలకు సామాజిక సంస్థలకు మేధావులకు వివిధ వర్గాలకు మాదిగ ఉద్యోగ సమాఖ్య పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని వారన్నారు.అదేవిధంగా వర్గీకరణ విషయంలో అగ్ర భాగాన ఉన్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు మరియు వర్గీకరణ పై వెంటనే స్పందించి మాదిగలకు ఈ విద్యా సంవత్సరం నుండి అన్ని రకాల అవకాశాలను ఏబిసిడి వర్గీకరణ ద్వారా లభించే విధంగా ప్రయోజనం పొందే విధంగా చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాము.

# వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తెలంగాణ వీణ/పెద్దవంగర,ఆగస్ట్4:** పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి దేయ్యంగా, గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా ఇనగ్రేషన్ ఆఫ్ వర్క్స్ (ఎస్డిఎఫ్ గ్రాంట్) నిధులతో పెద్దవంగరలో సీసీరోడ్,ఆర్సి తండాలో హాస్పిటల్ కాంఫౌండ్ వాల్ నిర్మాణం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం రేవంత్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని,అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్వరాజ్యం దిశగా కృషి చేస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు జాటోత్ హామ్య నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్,మండల ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,యూత్ నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




సోమవారం 05 ఆగస్టు 2024

తెలంగాణ వీణ



# హైదరాబాద్

# పోచమ్మ ...మైసమ్మల ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి: ఎమ్మెల్యే బండారి





**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని బొడ్రాయి ప్రాంతంలో నీ మరల మైసమ్మ ఆలయంలో, కుమ్మరి కుంట పోచమ్మ ఆలయంలో, సాయిరాం నగర్ మజ్జి గౌరమ్మ ఆలయంలో, కళ్యాణపురి లో నీ ఇందిరానగర్ ,అంబేద్కర్ నగర్, పోచమ్మ ఆలయంలో అదేవిధంగా శ్రీనగర్ కాలనీలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమ్మవారు ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయాలలో ఆలయ కమిటీ సభ్యులు మంచి ఏర్పాట్లు చేశారని కొనియాడారు.అనంతరం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని పలు అమ్మవారు ఆలయాల్లో బోనాలకు జిహెచ్ఎంసి ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ప్రజలు ఎంతో అంగరంగ వైభవంగా బోనాల పండుగను చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి, మాస శేఖర్, చేర్యాల శ్రీనివాస్, పిట్టల నరేష్, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్, జి.రమేష్,, బంటి గౌడ్, రవీందర్ గౌడ్, నర్సింగ్ నేత, శ్రీకాంత్ నిదాన కవి,, సుభాష్ గౌడ్, ఆకాష్, కరుణాకర్, మరియు పలు ఆలయాల అధ్యక్ష కార్యదర్శులు, వారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జీపీ వాకింగ్ గ్రౌండ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి...

**తెలంగాణ వీణ/కరీంనగర్, ఆగస్టు04:** ఆదివారము 32 వ డివిజన్లో (జీ పీ) వాకింగ్ గ్రౌండ్ సమస్యలు పరిష్కరించాలని వాకర్ సమావేశంలో పాల్గొన్న కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురముల శ్రీనివాస్ ని కోరడం జరిగినది. నడవండి నడిపించండి.అందరూ ఆరోగ్యంగా ఉండాలి అందులో మనం ఉండాలి.వాకింగ్ యోగా స్విమ్మింగ్ సైక్లింగ్ లాఫింగ్ సెంటర్లలో మనం పాల్గొనడం ద్వారా శారీరకంగా మానసికంగా స్నేహభావంతో పాటు సేవా భావం కలిగి మానసిక ఆనందాన్ని పొందుతాం మందులతో నయం కానీ రోగాలు వాకింగ్ యోగా జిమ్ ల ద్వారా ఎన్నో రోగాలు నయం అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురమళ్ళ శ్రీనన్న రావడం జరిగింది. 32 వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు మహాదేవుని భార్గవి విజయ్ జగదీష్ గౌడ్, గంగా తిరుపతి,ముల్కనూరి రాజయ్య,కేసి మూర్తి, సీనియర్ వాకర్స్ నాగేశ్వరరావు, బాలకృష్ణ, సిపిఐ అశోక్, నర్సింగ్ రావు,మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి,మిట్టపల్లి కనకరాజు, మేస్త్రి వెంకన్న, బట్టు శంకర్, జయరాం,సారంగఫణి, ఓంకార్ చారి,రాజేశం,మరియు డివిజన్ మహిళలు. అరుణ. మల్లమ్మ. శకుంతల. రాజేశ్వరి. సుజాత. భాగ్య. కొమురవ్వ. బాలవ్వ. పాల్గొనడం జరిగింది.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమేద్దాం - యువత జీవితాల్లో చిరుదివ్వెలు వెలిగిద్దాం

- అక్షరాల తోవ కవి సమ్మేళనంలో కవుల ఉద్ఘాటన
- సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రజలంతా కలిసిరావాలి
- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుంకరి రవ్నేష్




**తెలంగాణ వీణ/ఖమ్మం, ఆగస్టు 4:** సమాజంలో వేళ్లూనుకపోయిన డ్రగ్స్ మహమ్మారిని తరిమేసి యువత జీవితాల్లో చిరుదివ్వెలు వెలిగించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కవులు తమ కవితల ద్వారా ఉద్ఘాటించారు. "అక్షరాలతోవ సాహితీ సంస్థ" ఆధ్వర్యంలో ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్‌లో ఆదివారం 'డ్రగ్స్ మత్తులో భారతం' అనే అంశంపై కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సుంకరి రవ్నేష్ మాట్లాడుతూ... నేడు సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజలంతా కలిసి రావాలని కోరారు. సమాజంలో చైతన్యం తెచ్చేందుకు అక్షరాల తోవ సంస్థ ప్రయత్నించడం అభినందనీయమన్నారు. కవి, గాయకులు, హెచ్ఎం కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ... డ్రగ్స్ భూతం నేడు విద్యార్థుల జీవితాలను చీకటిమయం చేస్తోందన్నారు. ఈ భూతానికి వ్యతిరేకంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలనుకోవడం శుభపరిణామమని అక్షరాలతోవ సాహితీ సంస్థను అభినందించారు. కవి, ఉపాధ్యాయులు పొత్తూరి సీతారామారావు మాట్లాడుతూ... చిత్తశుద్ధితో పని చేస్తే దేనినైనా సాధించగలుగుతామని అన్నారు. ఆ చిత్తశుద్ధి అక్షరాలతోవ నిర్వాహకులకు ఉందన్నారు. రిటైర్డ్ మున్సిపల్ ఆర్ఐ బి.సత్యనారాయణ, రిటైర్డ్ పోలీస్ సీత్లా నాయక్ తదితరులు మాట్లాడారు. చిన్నారి దాసరోజు సాయిరిత్విక్ మాట్లాడిన మాటలు అందరినీ ఆలోచింపజేశాయి. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించారు. అంతా ముక్తకంఠంతో డ్రగ్స్ మహమ్మారిని తరిమ్వేయాలని, అంతా ఒక్కటై నడుం బిగించాలని, కలాన్ని దివ్వెలుగా మార్చి చీకటిని తరిమ్వేయాలని, కత్తిలా మలచి గంజాయి గొంతును తెంపేయాలని కవులు తమ కవితల ద్వారా వినిపించారు. సుమారు 30 మంది కవితలు చదివారు. అందరి కవితలు మత్తు చిత్తును వదిలించే బాణాల్లా దూసుకుపోయాయి. రిక్కాబజార్ హైస్కూల్ విద్యార్థిని సంజన చదవిన కవిత అందరినీ ఆలోచింపచేసింది. రిటైర్డ్ హెచ్ఎం పెద్దపాక నాగభూషణం రాసి పాడిన పాట విద్యార్థులందరినీ ఆలోచింప జేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పాగి వెంకన్న, మోదుగు గోవింద్, నల్ల కృష్ణ పాడిన సందర్భోచిత పాటలు సభికులను అలరించాయి. కవి సమ్మేళనానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల కవులు కూడా హాజరై కవితలు చదివారు. కవులందరికీ ముఖ్య అతిథి సిఐ సుంకరి రమేష్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ఉపాధ్యాయులు సయ్యద్ షఫీ, వై.దేవయ్య, గాజుల భారతి, మద్దినేని జ్యోతి, పంజాల ఐలయ్య, కవి, రచయిత ఇబ్రహీం నిర్గుణ్, మిర్యాలగూడ నుండి వచ్చిన రాజుపేట రావుబ్రహ్మం, కొత్తపల్లి కృష్ణారావు, రెంటాల చిన్న హుస్సేన్, శోభనాద్రి, రేళ్ల శ్రీనివాస్, మందుల వీరభద్రం, సబ్బు నాగయ్య, రవి కొమ్ము, ఏ నాగేశ్వరావు, దారా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బోడపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**తెలంగాణ వీణ/ఖమ్మం, ఆగస్టు 4:** బోడేపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బోడేపూడి.రాజా చల్లగొండ్ల. అభినయశ్రీ అను పేద విద్యార్థి జాతీయ స్థాయిలో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ఆమెకు తన వంతు సహాయముగా 10,000/-రూపాయలు బహుమతిగా ఇచ్చి ఆమెను అభినందించారు . ఆమె ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమెకు ముందు ముందు ఎటువంటి సహాయం అయినా చేస్తాననీ రాజా ప్రకటించారు . తరువాత మీడియాతో మాట్లాడుతూ రేపు జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో తనను తన తరుపున పోటీలో ఉన్న కాంగ్రెస్ యువ నాయకులను గెలిపించాలని కోరారు . నాయకులు , మంత్రులు గ్రౌండ్ లెవెల్ లో కష్టపడుతున్న యువకులను చేరదీసి కాంగ్రెస్ పార్టీలో వారి ఎదుగుదలకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాజా గారితో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికల కొరకు నోటిఫికేషన్ విడుదల

- ఆగష్టు 11 నుంచి నామినేషన్ల స్వీకరణ
- 18న ఎన్నికలు. అదే రోజు సాయంత్రం ఫలితాలు
- ఎన్నికల అధికారి యు.వెంకటయ్య

**తెలంగాణ వీణ/ఖమ్మం,ఆగష్టు,4 :** తె లంగాణా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్‌ను ప్రకటించినట్లు ఎన్నికల అధికారి యు.వెంకటయ్య,సహాయ ఎన్నికల అధికారి ఎం.డి.సాబేర్ పేర్కొన్నారు.ఆదివారం ఖమ్మం నగరం లోని సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి జహంగీర్అలీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ ను విడుదల చేసినట్లు తెలిపారు.ఈనెల (ఆగష్టు)11 వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లు స్వీకరణ,అదే రోజు సాయంత్రం 5 గంటల లోపు విత్ డ్రా వుంటుందని,సాయంత్రం 5 గంటల తరువాత అధ్యక్ష పోటీలో ఉన్న వారికి గుర్తులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.18 వ తేదీన ఆదివారం ఖమ్మం నగరం లోని సంఘం కార్యాలయం లో ఉదయం 9 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 2 గంటల లోపు ముగుస్తుందని,సాయంత్రం 4 గంటల లోపు ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.ఈ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం లో వరుసగా మూడు సంవత్సరాల నుండి సభ్యత్వం పొంది ఉండాలని తెలిపారు.ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర సంఘం అధ్యక్షులు ఎం.డి జహంగీర్ అలీ,ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేశం హా జరు కానున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికలు శాంతి యుతంగా నిర్వహించడానికి ప్రభుత్వ డ్రైవర్లు అందరూ సహకరించాలని కోరారు.ఎన్నికల నోటిఫికేషన్ సమావేశంలో బి.రామారావు గౌడ్,దాసరి వేణుగోపాల్,కె వెంకటేశ్వర్లు, ఎల్ గంగన్న, బాబురావు, బానోత్ హరి సింగ్,ఎస్ వి ప్రసాద్ ,జి.నాగరాజు, సిహెచ్ నరసింహరావు, జి. సుధాకర్ టి. వెంకటేశ్వర్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వచ్చిన వారు వనమా శ్రీనివాసరావు భద్రాచలం,జి రాఘవులు, వి. నాగరాజు తదిరులు పాల్గొన్నారు.



## సంఘాల్లో రాజకీయమా..?



**తెలంగాణ వీణ/హైదారాబాద్:** పద్మశాలి కుల సంఘాల్లో రాజకీయం పనికిరాదని,సంఘాలు కలిసి కట్టుగా పని చేసి,పని చేసే నాయకున్ని రాష్ట్ర అధ్యకులుగా గెలిపించుకోవాలని తెలంగాణా పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి భూర మల్లేశం వివరించారు.ఆదివారం హైదారాబాద్ లోని పలు డివిజన్ లలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలు చేస్తూ సంఘాలను చెడగొట్టే వ్యక్తులను నమ్మి మోసపోవద్దని, ఆలోచించి అడుగేయాలన్నారు. పద్మశాలి లకు కొన ఊపిరి ఉన్నంత వరకు సంఘానికి సేవ చేతనని హామీ ఇచ్చారు. మేడ్చల్ పద్మశాలి అద్యక్షులు వనమాల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు గా పోటీ చేస్తున్న భూర మల్లేష్ హైదారాబాద్ లోని తార్నాక లోనే ఉంటాడు.సిటీలోనే ఉండి అన్ని సమస్యలు పరిష్కరిస్తారు.అందరూ కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్ర పద్మశాలి సంఘం హైదారాబాద్ లో నిర్మించేందుకు కే సి ఆర్ తో కలిసి నిధులు కూడా ఉప్పించాడు.తప్పకుండా గెలిపిస్తే తన మాట పై కట్టుబడి ఉండే వ్యక్తి భూర మల్లేష్ అన్నారు.అనంతరం భూర మల్లేష్ ను శాలువాతో సన్మానించారు.పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో వనం సుమన్. గోలి జనార్ధన్.ఎలగందుల రాజేందర్.గోపాల్.అంజయ్య సతీష్.లక్ష్మి నారాయణ తది తరులు పాల్గొన్నారు.

## 16వ సౌత్ జోన్ సీనియర్ త్రో బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో రాష్ట్రం నుంచి రెండవ స్థానం దక్కించుకున్న మురారి సహస్ర వైష్ణవి







**తెలంగాణ వీణ/తార్నాక:** కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని సంస్కృతి స్కూల్లో నిర్వహించిన 16వ సౌత్ జోన్ సీనియర్ త్రో బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో సికింద్రాబాద్ తార్నాకకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు మురారి స్మిత కూతురు మురారి సహస్ర వైష్ణవికి తెలంగాణ రాష్ట్రం నుంచి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీం మేనేజర్ మురారి స్మిత, కోచ్ కె. సిద్దేశ్వర రెడ్డి, అధికారి చక్రపాణి, కార్యదర్శి కిరణ్ చారి, అధ్యక్షుడు జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయగా ఆలేరు మండలం నుండి 52 మందికి ఆలేరు పట్టణం నుండి 33 ఆత్మకూరు మండలం నుండి 51 మోటకొండూరు 49 గుండాల మండలం నుండి 63 మొత్తం 240 మంది చెక్కులను పంపిణీ చేశారు.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం...
జనరల్
NEWS
సోమవారం 05 ఆగస్టు 2024

## తార్నాకలో ఘనంగా బిజెపి రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ కొన్నే సంపత్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ వీణ/తార్నాక :** బిజెపి రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ కొన్ని సంపత్ జన్మదిన వేడుకలు తార్నాకలో ఆదివారం సాయంత్రం నాయకులు, కార్యకర్తల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, బిజెపి నాయకులు ఫని, చరణ్ రాజ్, మురళి, మనీ యోగి, సామ్యూల్, ప్రసాద్,కృష్ణ,కేదా రి,సాయి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు హాజరైన కార్పొరేటర్లు





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** వినాయక నగర్ డివిజన్ పరిధిలో చంద్రగిరి కాలనీ లో గంగపుత్రుల సంక్షేమ సంగం ఆధ్వర్యంలో జరిగిన గంగపుత్రుల బోనాల పండుగకు అతిధి గా హాజరుమల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ , వినాయక నగర్ డివిజన్ కార్పొరేట్ రాజలక్ష్మి, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వల నమూనా తో బోనాల ఊరేగింపును జండా ఊపిరి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో వెంపటి రాజు, నవీన్ పెద్ద ఎత్తున గంగపుత్ర సంఘాం నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్‌లో బోనాల ఉత్సవాలు



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మౌలాలి హనుమాన్ నగర్ లో బోనాల పండుగ సందర్భంగా ఆదివారం నల్ల పోచమ్మ దేవాలయం ప్రెసిడెంట్ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ గల గుడిలకు ఒడిబియ్యం చీరలు , బోనం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బిక్షపతి సురేష్ మధు వేణు సతీష్ రాజు జనార్ధన్ శ్రావణ్ శ్రీనివాస్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# మహిళలకు త్వరలో వడ్డీ లేని రుణాలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 4:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. త్వరలోనే రాష్ట్రంలోని మహిళలకు లక్షల్లోనే వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రణాళిక రూపొందించనుంది. రాష్ట్రంలో ఉన్న మహిళలకు రూ.20 వేల కోట్లు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మహిళా సంఘాల ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ రూ.20 వేల కోట్ల వడ్డీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలు, ఏ నియోజకవర్గంలో ఎన్నెన్ని మంజూరు, ప్రభుత్వ పరంగా అందించే చేయూత, బ్యాంకర్లతో లింకేజీ తదితర అంశాల్లో ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. విధి విధానాలు, మార్గదర్శకాలు, నిబంధనలు ప్రభుత్వం త్వరలోనే విడుదల చేస్తుందని తెలిసింది.ఆరు గ్యారంటీల్లో అధికంగా మహిళలను ఆకర్షించే ఈ వడ్డీ లేని రుణాల హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా అక్కాచెల్లెమ్మలకు పెద్ద పీట వేస్తూ మహిళా ప్రాధాన్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు, యవతులు, విద్యార్థినులు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తోంది. అలాగే గృహ జ్యోతి పథకాన్ని అమలు చేసింది. 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగిస్తే బిల్లు కట్టనవసరం లేని పథకాన్ని కొనసాగిస్తోంది. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా అమలు చేస్తోంది. తాజాగా కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంకా స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) బలోపేతం చేసేందుకు కృషి చేస్తోంది. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అయ్యింది. సున్న వడ్డీతో మహిళలకు రుణాలు మంజూరు చేయాలని నిర్ణయం తీసుకుంది.అంతేకాకుండా ప్రతి సభ్యురాలికి వ్యక్తిగత జీవిత భీమాను కూడా అమలు చేయనుంది. తెలంగాణలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక భరోసానిచ్చేందుకు 'తెలంగాణ మహిళాశక్తి' పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా రాబోయే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళలకు అందించనున్నారు. గ్రామాల్లో మహిళా వ్యాపార వేత్తలను తయారు చేయాలన్న ఉద్దేశంతో సున్న వడ్డీ రుణాలను అందించేందుకు సంకల్పించింది. దీని కోసం ప్రతి నియోజవర్గం పరిధిలో ప్రత్యేక మినీ పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను ఆయా కలెక్టర్ల ద్వారా రూపొందిస్తున్నారు. తెలంగాణ మహిళా శక్తి భాగంగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని తిరిగి ప్రారంభించనున్నారు. 2014 నుంచి అమల్లో ఉన్న ఈ పథకంలో మహిళా సంఘాలు బ్యాంకుల నుంచి రుణాలు తీసుని సకాలంలో




చెల్లిస్తే, వారు చెల్లించిన వడ్డీని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.2019.-20 వరకు ప్రభుత్వం ఈ వడ్డీలపై రాయితీ ఇచ్చింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ పథకానికి నిధులు నిలిచిపోయాయి. గతంలో బకాయి ఉన్న నిధులను కూడా ప్రభుత్వం చెల్లించనుంది. ఇకపై ప్రతి ఆరు నెలలకోసారి క్రమం తప్పకుండా వడ్డీని మహిళా సంఘాలకు రీయంబర్స్‌మెంట్ చేస్తుంది. వీటితోపాటు మహిళా సంఘాలకు మరికొన్ని పథకాలను కూడా ప్రభుత్వం అమలు చేయనుంది. ఒక్కో గ్రామ సమాఖ్య పరిధిలోని సంఘాలకు రూ.కోటి వరకు రుణాలు మంజురు చేస్తారు. మొదటి ఏడాది రాష్ట్రంలోని 5 వేల గ్రామాలకు రూ.5 వేల కోట్ల వరకు రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. వీటి ద్వారా ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికో ప్రత్యేక చిన్నతరహా పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయనున్నారు.వీటి ద్వారా మహిళలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తారు. ఇలా డ్వాక్రా సంఘాల మహిళలందరికీ ఉపాధితో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యే కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊతమిస్తుంది. సకాలంలో వడ్డీలు చెల్లించిన వారికి మహిళా సంఘాలకు ఆ మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి వారి ఖాతాల్లో జమ చేస్తుంది. స్థానిక మహిళలు, తెల్లరేషన్ కార్డు కలిగిన వారే ఈ బుణాలకు అర్హులని తెలుస్తోంది. ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను త్వరలోనే జారీ చేస్తుందని అధికార వర్గాల సమాచారం.

# సిపిఎస్ ఉద్యోగులకు త్వరలో శుభవార్త

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 4:** ఇటీవల గుండెపోటుతో మరణించిన రిటైర్డ్ సీపీఎస్ ఒకేషనల్ టీచర్ ఎద్దు ఉపేంద్రం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సేకరించిన 3 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం మిర్యాలగూడ ఎం వి.ఆర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో టి.పి.సి.సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ లలో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించినదో అదే మాదిరి తెలంగాణలో కూడా నూతన పెన్షన్ స్కీం ను రద్దు చేసి పాత పెన్షన్ ను తిరిగి ప్రవేశ పెడతామని స్పష్టమైన హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలో సిపిఎస్ రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తోందని, త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పెన్షన్ పునరుద్ధరణ శు భవార్త వింటారన్నారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు అశం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉందని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నూతన పెన్షన్ విధానం వల్ల రిటైర్మెంట్ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పాత పెన్షన్ పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ నూతన పెన్షన్ పథకం అమలు చేసిన1 సెప్టెంబర్ 2004 నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ఉద్యోగ , ఉపాధ్యాయులు మరణించడం జరిగిందని, ఉద్యోగుల పై ఆధారపడ్డ చాలా కుటుంబాలు రోడ్డున పడ్డారన్నారు. సీపీఎస్ విధానం అమలు చేయడం వల్ల ఉద్యోగ,ఉపాధ్యాయలకు ఆర్థిక ,ఆరోగ్య భద్రత లేకపోవడం వల్ల తీవ్రమైన వత్తిడి కి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 317 బాధితుల సమస్యలకు పరిష్కారం చూపి, దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న 30 వేల ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి ఉద్యోగుల గుండెల్లో నిలిచిన ముఖ్యమంత్రి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి 3



లక్షల ఉద్యోగ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఈడిగె నరేష్ గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్,ఉపాధ్యక్షులు సురెందర్ సింగ్ ఠాగూర్, జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు,విజయ్, బాలాజీ నాయక్, నర్సింహ నాయక్,లింగమూర్తి,దర్శణ్ గౌడ్, భూలక్ష్మి, వీరేశం,బుచ్చన్న,దిల్షాద్, ప్రవీణ్,యూసూఫ్, తదితరులు పాల్గొన్నారు. పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయించాలి : టిపిఆర్‌టియు వ్యవస్థాపకులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం కల్వకుర్తికి వచ్చిన సందర్భంగా డివిజన్ లోని ఉపాధ్యాయులు కలిశారు.5,000 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయించి అందులో బిఈడీ, డిఈడీ ఇద్దరికీ కామన్‌గా ప్రమోషన్ ఇవ్వాలని, 317 బాధితులు, సీపీఎస్ రద్దు చేయడం గురించి వినతిపత్రం అందించారు. ఎస్‌జీటీ వారికి బీపిఈడీ చేసిన అభ్యర్థులకు ప్రమోషన్లు కల్పించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. వివిధ మండలాల ఉపాధ్యాయులు ఆయనను కలిసి వినతి పత్రం అందించారు.

## బీబీజే యువజన కమిటీ అధ్యక్షుడిగా పురాణం రమేష్



**తెలంగాణ వీణ/రామడుగు,ఆగస్టు 4:** రామడుగు మండలంలోని గోపాలరావుపేట బుడగ జంగం(ఎస్సీ)యువజన కమిటీ కోసం ఆదివారంసంగంయువకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మాజీ 2 వార్డ్ సభ్యులైన పురాణం రమేష్ ను,సంగం గౌరవ అధ్యక్షులుగా కళ్లెం విజయ సిద్ధార్థ, పురాణం సంపత్ ను,ఉపాధ్యక్షులుగా భూతం మల్లేష్, తుర్పాటి అనిల్, ప్రధాన కార్యదర్శిగా విభూది రమేష్ ను అలాగే ఉపకార్యదర్శిగా విభూదిమహేందర్,కోశాధికారులుకళ్లెం తిరుపతి, చల్ల కుమారును, సలహాదారులుగా టేకు గోపి, కిన్నెర యాదగిరి, కళ్లెం వెంకటేష్, కళ్లెం శివాజీ లను యువకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన సంఘానికి యువకు లు శాలువాతో సన్మానం చేశారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకుబాధ్యతలు కట్టబెట్టి నకులసంఘంయువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో కులం అభివృద్ధికి, కులం సమస్యల పరిష్కారానికి పాటుపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ.. సచిన్ వరల్డ్ రికార్డ్ బద్దలు!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అత్యధిక 50 ప్లస్ స్కోర్లు చేసిన భారత ఓపెనర్‌గా చరిత్రకెక్కాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో ఆదివారం రెండో వన్డేలో రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో చెలరేగాడు.ఇది రోహిత్ శర్మకు భారత ఓపెనర్‌గా 121వ 50 ప్లస్ స్కోర్. ఈ క్రమంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును రోహిత్ శర్మ అధిగమించాడు.సచిన్ టెండూల్కర్ భారత ఓపెనర్‌గా 120 సార్లు 50 ప్లస్ రన్స్ చేశాడు. కామిందు మెండీస్ వేసిన 10వ ఓవర్‌లో నాలుగో బంతిని సిక్సర్ తరలించిన రోహిత్.. 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తద్వారా పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.అత్యధిక సిక్సర్లు..గతేడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వన్డే క్రికెట్‌లో తొలి 10 ఓవర్లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ శర్మ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు హిట్ మ్యాన్ 53 సిక్సర్లు బాదగా.. 24 సిక్సర్లతో డేవిడ్ వార్నర్ తర్వాతి స్థానంలో నిలిచాడు. మహమ్మద్ వసీమ్(22), మిచెల్ మార్ష్(17), క్వింటన్ డికాక్(15) ఈ జాబితాలో ఉన్నారు.వన్డే క్రికెట్‌లో తొలి 10 ఓవర్లలోనే అత్యధిక హాఫ్ సెంచరీలు సాధించిన బ్యాటర్లలో రోహిత్ శర్మ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 7 హాఫ్ సెంచరీలతో అగ్రస్థానంలో ఉండగా.. 4 హాఫ్ సెంచరీలతో రోహిత్ శర్మ రెండో స్థానంలో నిలిచాడు. సచిన్, రాబిన్ ఊతప్ప, గౌతమ్ గంభీర్ ఒక్కో హాఫ్ సెంచరీతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.సిక్సర్లతో హాఫ్ సెంచరీలు..శ్రీలంకతో మూడు వన్డేల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో రోహిత్ శర్మ హాఫ్ సెంచరీలు సాధించాడు. ఈ రెండు హాఫ్ సెంచరీలను కూడా సిక్సర్లతో అందుకోవడం విశేషం. తొలి వన్డేలో 33 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన రోహిత్.. రెండో వన్డేలో మాత్రం 29 బంతుల్లోనే పూర్తి చేశాడు.ద్రవిడ్‌ను అధిగమించిన హిట్ మ్యాన్..అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రోహిత్ శర్మ.. దిగ్గజ బ్యాటర్, మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్(10768)ను అధిగమించాడు.ఈ రికార్డుకు 4 పరుగుల దూరంలో ఉన్న రోహిత్.. వెల్లాలాగే వేసిన నాలుగో ఓవర్‌లో బౌండరీ బాది ద్రవిడ్‌ను అధిగమించాడు.వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ (18,426) అగ్రస్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లీ(13,872), సౌరవ్ గంగూలీ(11,221).. రోహిత్ శర్మ కన్నా ముందున్నారు. వన్డే క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి రోహిత్ అత్యధిక భాగస్వామ్యం యావరేజ్ కలిగిన జోడీగా కూడా రికార్డ్ సాధించాడు.

# లంకతో బజ్‌బాజ్ వీరుల సమరం.. పటిష్టమైన జట్టు ప్రకటన




స్వదేశంలో ఆగష్టు 21 నుంచి శ్రీలంకతో ప్రారంభంకానున్న మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ECB జట్టును ప్రకటించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలో 14 మంది సభ్యులతో కూడిన దుర్భేధ్యమైన జట్టును ఎంపిక చేసింది.ఓపెనర్ జాక్ క్రాలే, పేసర్ డిల్లాన్ పెన్నింగ్‌టన్‌లు గాయాల కారణంగా జట్టుకు దూరమయ్యారు. మరో పేసర్ ఓలీ స్టోన్ మూడేళ్ళ తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగొచ్చాడు.బెన్ డకెట్.. ఓలీ పోప్‌కివీస్ ఓపెనర్ బ్రెండన్ మెక్ కల్లమ్ ఇంగ్లండ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వారి బ్యాటింగ్ శైలిలో చాలా మార్పొచ్చింది. టెస్టులనూ టీ20 తరహాలో ఆడుతూ ప్రత్యర్థి జట్టు బౌలర్లలో వణుకు పుట్టిస్తున్నారు. పైగా దానికి 'బజ్‌బాజ్' అని పేరట్టుకొని శివాలెత్తి పోతున్నారు. ఆఖరకు ఆరంభంలో వికెట్లు పడినా.. వారి ఆటలో దూకుడు మాత్రం తగ్గట్లేదు. ముఖ్యంగా, ఓపెనర్ బెన్ డకెట్.. వన్‌డౌన్ బ్యాటర్ ఓలీ పోప్ ఎదుర్కొన్న తొలి బంతి నుంచే బౌండరీల మోత మోగిస్తున్నారు. అలాంటి ఇంగ్లీష్ జట్టును.. లంక ఏ మేరకు అడ్డుకుంటుందనేది ఆసక్తికరం.ఆగష్టు 21న మాంచెస్టర్‌లో సిరీస్ ప్రారంభం కానుండగా.. తదుపరి రెండు టెస్టు ఆగష్టు 29 నుంచి లార్డ్స్‌లో, మూడో టెస్టు సెప్టెంబర్ 6 నుంచి ఓవల్ వేదికగా జరగనున్నాయి.శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టు:బెన్ స్టోక్స్ (కెప్టెన్), డేనియల్ లారెన్స్, బెన్ డకెట్, ఆలీ పోప్ (వైస్ కెప్టెన్), జో రూట్ , జోర్డాన్ కాక్స్, హ్యారీ బ్రూక్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, మార్క్ వుడ్, షోయబ్ బషీర్, ఆలీ స్టోన్, మాట్ పాట్స్.

# నీరజ్ గోల్డ్ సాధిస్తే.. భారతీయులకు బంపర్ ఆఫర్: వీసా ఫ్లాట్‌ఫాం సీఈవో



**ఇంటర్నెట్ డెస్క్:** టోక్యో ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించి దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పై మరోసారి భారీ అంచనాలే ఉన్నాయి.పారిస్ ఒలింపిక్స్‌లోనూ ఈ సారి బంగారు పతాకం సాధిస్తారనే ఆశాభావాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ వీసా ఫ్లాట్‌ఫాం అట్లీస్ వ్యవస్థాపకుడు భారతీయులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఒకవేళ ఒలింపిక్స్‌లో నీరజ్ స్వర్ణం గెలిస్తే వినియోగదారులకు ఉచితంగా వీసా అందిస్తామని ప్రకటించారు.ఆగస్టు 6న జరగనున్న ఒలింపిక్స్ జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా పాల్గొననున్నాడు. ఈ క్రమంలోనే అట్లీస్ సీఈవో మోహక్ నహ్తా సోషల్ మీడియాలో ఈ ప్రకటన చేశారు. ఒక వేళ నీరజ్ భారత్‌కు పతకం సాధిస్తే.. ఒక రోజు ఉచితంగా వీసా సేవలను అందిస్తానంటూ పేర్కొన్నారు. ఈ సేవలను పొందాలనుకునే వారికి కొన్ని నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు.నీరజ్ చోప్రా బంగారు పతకం గెలిస్తే.. ఆగస్టు 8న ఈ సేవలు అమలులోకి వస్తాయి.కేవలం అట్లీస్ వినియోగదారులకు మాత్రమే ఈ సేవలు వర్తిస్తాయి. వీసా పూర్తిగా ఉచితం. ఆ రోజు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరు.ఒక్కరోజు మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఆ రోజున ప్రపంచంలో పలుదేశాలకు వెళ్లేందుకు వీలు కల్పిస్తున్నారు.ఈ సేవలను పొందాలనుకుంటే.. మోహక్ నహ్తా ఖాతాలోని కామెంట్ సెక్షన్‌లో వినియోగదారులు తమ ఈమెయిల్ ఐడీని తెలియజేయాల్సి ఉంటుంది. తద్వారా ఉచిత వీసా ఖాతా క్రియేట్ అవుతుంది.కాగా.. పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో భారత్ మూడు పతకాలను సాధించింది. బాడ్మింటన్ విభాగంలో సెమీఫైనల్ చేరుకుని చరిత్ర సృష్టించిన భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే.. గత ఒలింపిక్స్‌లో నీరజ్ మాత్రం సరైన సమయంలో అత్యుత్తమ ప్రదర్శనతో (87.58 మీటర్లు) ఒలింపిక్స్ స్వర్ణం సాధించాడు. ఈ సారి కూడా మరో బంగారు పతాకాన్ని సాధిస్తాడనే అంచనాలు పెరిగిపోయాయి.

# సెమీస్‌కు చేరిన భారత హాకీ జట్టు.. పెనాల్టీ గోల్‌తో క్వార్టర్స్ ఫైనల్‌లో విజయం



ప్యారిస్ ఒలింపిక్స్ భారత్‌కు మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. క్రీడలు ప్రారంభమై పది రోజులు గడిచింది. ఇపపటి వరకు భారత్ ఖాతాలో మూడు కాంస్యాలు మాత్రమే చేరాయి.కొన్ని క్రీడాంశాల్లో ఆటగాళ్లు చివరి వరకు పోరాడి ఓడారు. దీంతో వస్తుందనుకున?్న పతకాలు చేజారాయి. కొన్నింటిలో ముందే నిరాశపర్చారు. తాజాగా భారత హాకీ జట్టు పతకంపై ఆశలు రేపింది.పారిస్ ఒలింపిక్స్ హాకీ క్వార్టర్స్?లో భారత్ థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. బ్రిటన్?తో ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్?లో మొదట ఇరు జట్లకు చెరో పాయింట్ వచ్చింది. దీంతో.. మ్యాచ్ టైగా ముగిసింది. మ్యాచ్ మొదటి క్వార్టర్‌లో భారత్, బ్రిటన్ జట్లు రెండూ గోల్స్ ఏమీ చేయలేదు. తరువాత ఆట 22వ నిమిషంలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్ సాధించడంతో భారత్ ఆధిక్యంలోకి వచ్చింది. 27వ నిమిషంలో బ్రిటన్ ఆటగాడు మోర్టన్ లీ గోల్ చేయడంతో రెండు 1-1తో స్కోర్ సమం అయింది. ఆట ముగిసే సమయానికి రెండు జట్లూ మరో గోల్ చేయకపోవడంతో మ్యాచ్ టై అయింది.**షూటౌట్‌లో విజయం..** ఆ తర్వాత షూటౌట్ జరిగింది. అందులో బ్రిటన్ జట్టు కొట్టే గోల్స్?ను అడ్డుకోవడంలో కాస్త తడబడిన భారత్ ఆటగాళ్లు తర్వాత బ్రిటన్‌కు దీటుగా గోల్స్ కొట్టారు. షూటౌట్‌లో 4-2 తేడాతో భారత్ విజయం సాధించి సెమీస్?కు దూసుకెళ్లింది. హర్మన్‌ప్రీత్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ్, సుఖ్‌జీత్ సింగ్, అభిషేక్, రాజ్‌కుమార్ పాల్ భారత్ తరఫున పెనాల్టీ షూటౌట్‌కి వెళ్లారు. ప్రత్యర్థి బ్రిటన్ జట్టు నుంచి ఒలివర్ పేన్, జేమ్స్ ఆల్బరీ, జాచరీ వాలెస్, కానర్ విలియమ్స్, ఫిల్ రోపర్ షూటౌట్ చేశారు. ఈ షూటౌట్‌లో బ్రిటన్ ఆటగాళ్లు జేమ్స్ అల్బరీ, జాచరీ వాలెస్ గోల్స్ చేశారు. భారత గోల్ కీపర్ శ్రీజేష్ మిగిలిన మూడు బంతులను అడ్డుకున్నారు.భారత్ నుంచి హర్మన్‌ప్రీత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ్, రాజ్‌కుమార్ పాల్ గోల్స్ చేశారు. షూటౌట్‌లో బ్రిటన్‌ను ఓడించి భారత హాకీ జట్టు వరుసగా రెండోసారి ఒలింపిక్స్‌లో సెమీఫైనల్‌కు చేరి చరిత్ర సృష్టించింది.**పది మందితోనే ఆడిన భారత జట్టు..**ఈ మ్యాచ్‌లో భారత్ 10 మంది ఆటగాళ్లతో ఆడింది. ఎందుకంటే రెండో క్వార్టర్?స్‌లో అమిత్ రోహిదాస్‌కు రెడ్ కార్డ్ ఇచ్చారు. మ్యాచ్ రెండో క్వార్టర్ ప్రారంభమైన రెండో నిమిషంలో అమిత్ రోహిదాస్ మిడ్ ఫీల్డ్‌లో డ్రిబ్లింగ్ చేశాడు. ఆ సమయంలో తన హాకీ స్టిక్ ప్రత్యర్థి జట్టు ఆటగాడు విల్ కాల్నన్ ముఖానికి తగిలింది. దీంతో అమిత్‌కి రెడ్ కార్డు చూపించడంతో గ్రౌండ్‌ను వీడాల్సి వచ్చింది. ఆ తర్వాత భారత జట్టు 10 మంది ఆటగాళ్లతోనే మ్యాచ్‌ను కొనసాగించింది. ఈ కారణంగా అతను మొత్తం మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. అయినా పట్టు వదలని భారత జట్టు చివరి వరకు బ్రిటన్‌కు గట్టిపోటీనిచ్చింది. ఈ విధంగా భారత జట్టు పతకం దిశగా మరో అడుగు ముందుకేసింది. సెమీఫైనల్‌లో విజయం సాధిస్తే భారత్‌కు కనీసం రజత పతకం ఖాయం అవుతుంది. ఆగస్టు 6వ తేదీన భారత్ సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# ముంబై కెప్టెన్‌గా సర్ఫరాజ్.. ఇరానీ కప్‌లో రహానే



రంజీ వీరుడు సర్ఫరాజ్ ఖాన్‌కు సూపర్ చాన్స్ దక్కింది. ఈమధ్యే టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఈ యువకెరటం ముంబై జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.దేశవాళీ క్రికెట్ ఆరంభ టోర్నీ బుచ్చి బాబు టోర్నమెంట్‌లో అజింక్యా రహానే స్థానంలో సర్ఫరాజ్ ముంబైని నడిపించనున్నాడు.ఆదివారం ముంబై క్రికెట్ అసోసియేషన్ ఈ టోర్నీ కోసం 17 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది. 2023-24 రంజీలో ముంబైని చాంపియన్‌గా నిలిపిన రహానే, వైస్ కెప్టెన్ షామ్స్ ములానీలు బుచ్చిబాబు టోర్నీకి అందుబాటులో లేరు. దాంతో, ఎంసీఏ సర్ఫరాజ్‌కు పగ్గాలు అప్పగించింది.ముంబై స్క్వాడ్ : సర్ఫరాజ్ ఖాన్(కెప్టెన్), దివ్యాన్ష్ సక్సేనా, అమోఘ్ భత్కల్, అఖిల్ హెర్వాడ్కర్, సిద్ధేశ్ లాడ్, ముషీర్ ఖాన్, నూతన్, గోయల్, సూర్యాన్స్ షెడ్గే, హార్దిక్ తమొరె, ప్రసాద్ పవార్, తనిష్ కొటియాన్, అథర్వ అంకొలెకర్, హిమాన్ష్ సింగ్, ధనిత్ రౌత్, సిల్వెస్టర్ డిసౌజా, జునైద్ ఖాన్, హర్ష్ తన్నా.'రహానే తిరిగి వచ్చాక ముంబై కెప్టెన్‌గా ఎవరు? అనే ప్రశ్న ఎదురవ్వదు. అతడి గైర్హాజరీలో ఉన్నవాళ్లలో అనుభవజ్ఞుడు, టెస్టు ఆటగాడు అయిన సర్ఫరాజ్ జట్టును నడిపిస్తాడు' అని ఎంసీఏ సీనియర్ సెలెక్షన్ కమిటీ చైర్మన్ సంజయ్ పాటిల్ తెలిపాడు.టీమిండియాలో చోటు కోల్పోయిన రహానే ఇరానీ కప్‌లో బరిలోకి దిగనున్నాడు. ముంబైకి 42వ రంజీ ట్రోఫీ కట్టబెట్టిన అతడు ప్రస్తుతం ఇంగ్లండ్‌లో ఉన్నాడు. అక్కడి లీసెస్టర్‌షైర్ తరపున రహానే వన్డే కప్ ఆడుతున్నాడు. ఇక ములానీ విషయానికొస్తే అతడు బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్నాడు.






# 25 లక్షల రూపాయల విరాళం ప్రకటించిన బన్నీ..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే తన వంతు సహాయం చేసే విషయంలో ముందువరసలో ఉంటారనే సంగతి తెలిసిందే. వయనాడ్ విషాదం గురించి తన దృష్టికి రావడంతో ఈ ఘటన గురించి వేగంగా స్పందించి మంచి మనస్సును చాటుకున్నారు.మరోవైపు చిరంజీవి, రామ్ చరణ్ కేరళ సీఎం రిలీజ్ ఫండ్‌కు కోటి రూపాయలు అందిసున్నట్టు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.మెగా ఫ్యామిలీకి చెందిన హీరోలు వేగంగా స్పందించి తమ వంతు సహాయం చేయడంపై ప్రశంసల వర్షం కురుస్తోంది. బన్నీ మంచి మనస్సును చాటుకున్నారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మెగా హీరోలు చిరంజీవి,చరణ్ లకు రాబోయే రోజుల్లో మరిన్ని భారీ విజయాలు దక్కాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి కొందరు టాలీవుడ్ సెలబ్రిటీలు సైతం ఈ జాబితాలో చేరే ఛాన్స్ అయితే ఉంది.కోలీవుడ్ ఇండస్ట్రీకి చెందిన చాలామంది స్టార్ హీరోలు ఇప్పటికే పెద్ద మొత్తంలో విరాళాలను ప్రకటించడం ద్వారా వార్తల్లో నిలిచారు. వయనాడ్ వాసులు కష్టాల్లో ఉన్న సమయంలో సినీ సెలబ్రిటీలు వాళ్లకు అండగా నిలిచి ఆర్థికంగా ఆదుకుంటున్నారు. టాలీవుడ్ సినిమాలలో చాలా సినిమాలు కేరళ రాష్ట్రంలో సైతం రికార్డ్ స్థాయిలో కలెక్షన్లను సొంతం చేసుకోవడం గమనార్హం.మెగా హీరోలు ప్రస్తుతం వరుసగా పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. మెగా హీరోల సినిమాలు బిజినెస్ పరంగా కూడా ఒకింత సంచలనాలు సృష్టిస్తున్నాయని కామెంట్లు వ్యక్తమవుతూ ఉండటం గమనార్హం. మెగా హీరోలను అభిమానించే ఫ్యాన్స్ సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మెగా హీరోలు నెక్స్ట్ లెవెల్ ప్రాజెక్ట్ లను ఎంచుకుంటే మరిన్ని విజయాలు సొంతం అవుతాయని చెప్పడంలో ఏ మాత్రం సందేహం అవసరం అయితే లేదని చెప్పవచ్చు. మెగా హీరోల పారితోషికాలు సైతం 100 కోట్ల రూపాయల రేంజ్ లో ఉన్నాయి.

# శివం భజే హీరోయిన్‌కు బిగ్ రిలీఫ్..

ఇటీవల శివం భజే మూవీతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించిన ముద్దుగుమ్మ దిగంగనా సూర్యవన్షి. అశ్విన్ బాబు సరసన హీరోయిన్‌గా నటించింది ముద్దుగుమ్మ. ఆగస్టు 1న థియేటర్లో రిలీజైన ఈ చిత్రానికి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. అప్సర్ దర్శకత్వం వహించిన ఈ మూవీని మహేశ్వర్ రెడ్డి నిర్మించారు. అయితే ముంబయికి చెందిన ఈ ముద్దుగుమ్మ సింగర్‌గా కూడా గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా దిగంగనా సూర్యవన్షికి బిగ్ రిలీఫ్ లభించింది. ఆమెపై నమోదైన ఓ కేసును కోర్టు కొట్టివేసింది. గతంలో ఆమెపై దర్శక-నిర్మాత అయిన మనీష్ హరిశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెపై నిర్మాత చేసిన ఆరోపణలు రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేసినట్లు ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా దిగంగనా ముంబయి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపింది.**అసలేం జరిగిందంటే..** ఈ ఏడాది జూన్‌లో ఎంహెచ్ ఫిల్మ్స్, మనీష్ ప్రొడక్షన్ హౌస్ మేకర్స్ దిగంగనా మోసం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షో స్టాపర్ వెబ్ సిరీస్‌కు వ్యాఖ్యాతలుగా నటుడు అక్షయ్ కుమార్‌ను తీసుకొస్తానని తమ వద్ద డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు అక్షయ్ కుమార్, షారూఖ్ ఖాన్,





సల్మాన్ ఖాన్ వంటి స్టార్లతో పరిచయాలు ఉన్నాయని చెప్పిందని మనీష్ హరిశంకర్ ఆరోపించారు. అంతేకాకుండా హరిశంకర్‌ను బెదిరించిం డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నించారని ఆమెపై ఆరోపణలు చేశారు.అయితే తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ దిగంగన సూర్యవంశీ.. నిర్మాత మనీశ్ హరిశంకర్‌కు పరువు నష్టం నోటీసులు పంపారు. అతను తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారంటూ పోలీసులకు వివరించింది. కాగా.. షో స్టాపర్ అనే వెబ్ సిరీస్‌లో జీనత్ అమన్, జరీనా వహాబ్, శ్వేతా తివారీ, సౌరభ్ రాజ్ జైన్ లాంటి బాలీవుడ్ తారలు నటించారు. అయితే ఈ సిరీస్ వివాదంలో చిక్కుకుంది. చాలామంది నటీనటులతో పాటు, సిబ్బందికి పారితోషికం చెల్లించలేదని నిర్మాతపై ఫిర్యాదు చేశారు.

# నేషనల్ క్రష్ రష్మికకి కో స్టార్స్ మీద ఎప్పుడైనా క్రష్ కలిగిందా.?

ఈ వీకెండ్ లవ్ రాగా.. విత్ నేషనల్ క్రష్ రష్మిక... ప్రేమలో పడిపోయేందుకు రెడీగా ఉండండి అంటూ ఆహా ఇండియన్ ఐడల్ సీజన్ 3 ప్రోమో విడుదల చేసింది టీమ్.ప్రతి ఫ్రేమ్‌నీ కన్నార్పకుండా చూస్తున్నారు ఆడియన్స్. ప్రోమో ఈ రేంజ్‌లో ఉంటే ఎపిసోడ్ ఇంకే రేంజ్‌లో ఉండబోతోందో అంటూ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇండియన్ ఐడల్ సీజన్ 3 కి వస్తున్న రెస్పాన్స్ కిర్రాక్ అంటున్నారు ప్రేక్షకులు. ప్రతి పాటా, ప్రతి నోటా అద్భుతంగా వినిపిస్తుందంటూ ఇష్టంగా వింటున్నారు.ఈ వీకెండ్ లవ్ రాగా.. విత్ నేషనల్ క్రష్ రష్మిక... ప్రేమలో పడిపోయేందుకు రెడీగా ఉండండి అంటూ ఆహా ఇండియన్ ఐడల్ సీజన్ 3 ప్రోమో విడుదల చేసింది టీమ్.ప్రతి ఫ్రేమ్‌నీ కన్నార్పకుండా చూస్తున్నారు ఆడియన్స్. ప్రోమో ఈ రేంజ్‌లో ఉంటే ఎపిసోడ్ ఇంకే రేంజ్‌లో ఉండబోతోందో అంటూ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.ఇండియన్ ఐడల్ సీజన్ 3 కి వస్తున్న రెస్పాన్స్ కిర్రాక్ అంటున్నారు ప్రేక్షకులు. ప్రతి పాటా, ప్రతి నోటా అద్భుతంగా వినిపిస్తుందంటూ ఇష్టంగా వింటున్నారు. ఆమెకు కో స్టార్స్ మీద ఎప్పుడైనా క్రష్ కలిగిందా?ఆమె కెరీర్‌లో శ్రీవల్లి సాంగ్‌కి ఉన్న ఇంపార్టెన్స్ ఏంటి? పుష్ప 2 ఎలా ఉండబోతోందీ..? ఇలాంటి ఎన్నో ప్రశ్నకు ఆన్సర్ తెలియాలంటే ఇండియన్ ఐడిల్ సీజన్ 3ని మిస్ కాకుండా చూడాల్సిందే మరి..








# ఆర్‌జే శేఖర్ భాషా నాపై దాడి చేశాడు.. పీఎస్‌లో నటి లావణ్య ఫిర్యాదు



టాలీవుడ్ యాక్టర్ రాజ్ తరుణ్ –లావణ్య కేసు వ్యవహారం ఏదో ఒక రకంగా హాట్ టాపిక్‌గా నిలుస్తూనే ఉంది. తాజాగా ఆర్జే శేఖర్ భాషా తనపై దాడి చేశాడంటూ నటి లావణ్య జూబ్లీహిల్స్ పీఎస్‌లో పిర్యాదు చేసింది.ఓ యూట్యూబ్ ఛానల్ ఆఫీసులో శేఖర్ భాషా తనపై పదే పదే ఆరోపణలు చేస్తుండగా.. ప్రశ్నించేందుకు వెళ్లగా తనపై దాడి చేశారంటూ ఫిర్యాదులో పేర్కొంది. శేఖర్ భాషా తనను చూడగానే కడుపుపై తన్నడంతోపాటు విచక్షణా రహితంగా కొట్టాడని ఆరోపించింది. తాజాగా ఈ వ్యవహారంలో శేఖర్ భాషా రావడంతో ఈ కేసు ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది చూడాల్సి ఉంది.ఇప్పటికే ముగ్గురిపై కేసు రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మాల్వీ మల్హోత్రాతో ఎఫైర్ కారణంగా వదిలేసి వెళ్లిపోయాడని గత నెలలో నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రాజ్‌తరుణ్‌తో తనకుకు పదేళ్ల క్రితమే పెళ్లయిందని.. పదేళ్లుగా తాము కాపురం చేస్తున్నామని పేర్కొన్న లావణ్య.. కొన్నాళ్ల క్రితం రాజ్‌తరుణ్ నాకు అబార్షన్ చేయించాడంటూ. మెడికల్ రిపోర్ట్సను కూడా పోలీసులకు అందించింది.ఈ కేసులో పోలీసులు ముగ్గురిపై ఐపీసీ 420, 493, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నార్సింగి పోలీసులు ఏ1గా రాజ్ తరుణ్, ఏ2గా మాల్వీ మల్హోత్రా, ఏ3గా మయాంక్ మల్హోత్రాను చేర్చారు. నన్ను మోసం చేసిన రాజ్‌తరుణ్‌పై చర్యలు తీసుకోవాలి. మాల్వీ, ఆమె సోదరుడు చంపుతామని బెదిరించారు. మాల్వీతోపాటు ఆమె సోదరుడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు కోరింది.





# నేనేదీ ప్లాన్ చేయను.. ఆ పాత్రకు శ్రీకాంత్‌నే అనుకున్నా: కృష్ణవంశీ



**ఇంటర్నెట్ డెస్క్:** సోషల్ మీడియా ఎక్స్‌లో తన ఖాతాను ట్యాగ్ చేస్తూ ఎవరెప్పుడు పోస్ట్ పెట్టినా వెంటనే స్పందిస్తుంటారు దర్శకుడు కృష్ణవంశీ.నెటిజన్లు, సినీ అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తుంటారు. తాజాగా ఇద్దరు నెటిజన్లు 'ఖడ్గం' సినిమా గురించి ప్రస్తావించగా డైరెక్టర్ తనదైన శైలిలో బదులిచ్చారు.''ఖడ్గం'లో శ్రీకాంత్ గొప్ప పాత్ర పోషించారు. అప్పటి వరకూ వచ్చిన కమర్షియల్ మూవీస్‌లో అలాంటి క్యారెక్టర్ చూడలేదు. ఆ రోల్ కోసం ముందుగా శ్రీకాంత్‌నే అనుకున్నారా?' అని ఒకరు పోస్ట్ పెట్టగా.. శ్రీకాంత్‌నే అనుకున్నానని కృష్ణవంశీ పేర్కొన్నారు. 'ఆ సినిమాలో శివాజీ రాజా పాత్ర నిడివి చాలా తక్కువే అయినా దాని ప్రభావం ఎక్కువ. స్క్రిప్ట్ సిద్ధం చేసే సమయంలోనే మీకు ఆ ఆలోచన వచ్చిందా? సెట్స్‌లో వచ్చిందా?' అని మరొకరు అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. "స్క్రిప్ట్ అయినా.. సినిమా అయినా.. ఇలా ఉండాలి, అలా ఉండాలని నేను ముందే ప్లాన్ చేయను. ఏదైనా పాయింట్ నాలో ఆసక్తి రేకెత్తిస్తే దాని ఆధారంగా కథ రెడీ చేసుకుంటూ వెళ్తా. మధ్యలో వచ్చే ఆలోచనలు జత చేస్తుంటా" అని దర్శకుడు వివరించారు.''జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది'.. ఈ పాట ఆధారంగానే కదా 'చక్రం' చిత్రాన్ని తెరకెక్కించారు' అని శనివారం రాత్రి ఓ అభిమాని ట్వీట్ పెడితే.. ''ఈ సినిమాకి 24 ఏళ్ల ముందు సిరివెన్నెల రాసిన పాట అది. నాకు ఇచ్చారు. నా అదృష్టం" అని కృష్ణవంశీ పేర్కొన్నారు. మహేశ్ బాబు హీరోగా తాను తెరకెక్కించిన 'మురారి' ఈ నెల 9న రీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఇటీవల చిట్‌చాట్‌లో పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారాయన.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written